విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

అవినీతికి కేరాఫ్‌గా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- స్టాంపులు కార్యాలయం బయట అధిక ధరకు విక్రయం
- ప్రతి లావాదేవీకి కి రెండు శాతం కమిషన్
- ప్రతి రోజు రాత్రి సిబ్బంది మధ్య పంపకాల్లో గొడవలు
- చోద్యం చూస్తున్న జిల్లా రిజిస్ట్రార్

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. అవినీతిని కూకటివేళ్లతో పెకలిస్తామన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాటలు ఈ కార్యాలయానికి వర్తించడం లేదు. కార్యాలయ ఆవరణలోనే కార్యాలయానికి చెందిన ప్రైవేట్ సిబ్బంది రేటును నిర్ణయిస్తున్నారు. కార్యాలయంలో విక్రయించాల్సిన స్టాంప్ పేపర్ లను కార్యాలయం బయట అధిక ధరకు విక్రయాలు నిర్వహిస్తున్నారు. గత మూడు నెలలుగా కార్యాలయంలో స్టాంప్ పేపర్ల విక్రయాన్ని నిలిపివేశారు. కార్యాలయంలో ప్రతి రోజూ జరిగే లావాదేవీలపై రెండు శాతం కమిషన్ ను సిబ్బంది వసూలు చేస్తున్నారు. కమిషన్ పంపకాల మధ్య ఉన్న శ్రద్ధ పనిమీద లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. కార్యాలయ సిబ్బంది ఇటీవల విక్రయ పత్రాన్ని చేయవలసినది పోయి సెటిల్మెంట్ చేసి చేతులు దులుపుకున్నారు. ఆ తప్పు డాక్యుమెంట్ రైటర్ పైకి నెట్టి అతనిచేత మరలా స్టాంప్ పేపర్స్ చేయించి మరలా విక్రయపత్రం చేశారు. రెవెన్యూ శాఖా మంత్రి మా బంధువు, ఒక ఐఏఎస్ అధికారి మా సోదరుడు ఎవరు ఏమీ చేయలేరని 15 ఏళ్లుగా పనిచేస్తున్న ఒక ప్రైవేట్ వ్యక్తి చెబుతుండటం గమనార్హం. కొత్తగా ఆ కార్యాలయానికి వచ్చే పర్మినెంట్ సిబ్బంది, చిన్న వారైనా, పెద్ద వారైనా, ఆయన కాళ్ళు మొక్కి దీవెనలు తీసుకోవటం ఆనవాయితీగా ఉండంటే, ఆయన కార్యాలయాన్ని ఎంతగా ప్రభావితం చేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ప్రతి రోజు రాత్రి సమయాల్లో జరిగే వాటాల పంపకాల్లో సిబ్బంది మధ్య గొడవలు కూడా

జరుగుతుండటం, కొట్లాట వరకు వెళ్లడం గమనార్హం. ఇటువంటి అనేక అవకతవకలు, భారీ ఎత్తున అవినీతి కార్యాలయంలో జరుగుతున్నప్పటికీ అవినీతి నిరోధక శాఖ అధికారులు గాని, జిల్లా అధికారులు కానీ ఈ కార్యాలయంపై దృష్టి పెట్టడం లేదు.

రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రోగులకు అవ స రమైన మౌలిక సదు పాయాలు కల్పిస్తూ, మెరు గైన వైద్య సేవలు సకాలంలో అందించాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు వైద్యాధికా రులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమా వేశా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టి న కార్యక్రమాలు, ఖర్చుల వివరా లను వైద్యాధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు సకాలంలో అందించాలని, ఓపి స్లిప్పులకు సంబంధించి ఒక కాపీని పేషెంట్లకు కూడా ఇవ్వాలని, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది వివరాలు తెలిపే బోర్డులు, మందుల స్టాక్ వివరాలు తెలిపే డిస్ప్లే బోర్డులను ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. డ్యూటీ డాక్టర్లు సెలవులో ఉంటే ఆ వివరాలను

కూడా రోగులకు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి ఎదుట బస్సు షెల్టర్ నిర్మాణానికి ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు రాగా, అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, డీఎంహెచ్వో పెంచలయ్య, సూపరింటెండెంట్ శేషారత్నం, ఆర్ ఎం ఓ ఉషా సుందరి, సివిల్ సర్జన్ మునికృష్ణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, హరి పాల్గొన్నారు.

జంతు సంక్షేమంపై విస్తృత అవగాహన: కలెక్టర్

విశాలాంధ్ర- బ్యూరో- నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా జంతు సంక్షేమముపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జంతు హింస ను నివారించేందుకు గట్టిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే వి ఎస్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో జిల్లా జంతు హింస నివారణ సంస్థ కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంతు సంక్షేమం ఓ సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తిం చాలన్నారు. జంతు హింస నేరమని 1960 సంవత్సరంలో ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టాలను చేసిందన్నారు జంతు సంక్షేమం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడటం వలన మానవాళి మనుగుడకు ఎంతో ఉపయోగపడుతుందని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ(జీ)లో పౌరుల ప్రధమ కర్తవ్యం గా పొందుపరిచారన్నారు. ఆ చట్టాలను గౌరవించి కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. జంతు సంక్షేమ చట్టాలను విస్తృతంగా ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. వాటి సంరక్షణకు వైద్య శిబిరాలను ముమ్మరంగా చేపట్టి అవసరమైన మందులు వేయాలన్నారు. ఈ సందర్భంగా జంతు సంక్షేమంపై రూపొందించిన కరపత్రాలను, గోడ పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నగర కమిషనర్ డి హరిత, పశుసంవర్ధక శాఖ జెడి మహేశ్వరుడు, ఉప వాణిజ్య అధికారి వరప్రసాద్ పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ దేవరాజ్ , దిశా సిబరామారావు,ఆర్టీవో సుధాకర్ రెడ్డి, నగర ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ సామాజిక కార్యకరర్తలు ఉమాదేవి,జయప్రకాష్ పాల్గొన్నారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు.. అభివృద్ధికి శ్రద్ధ తీసుకోవాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు, పారిశ్రామికాభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు సకాలంలో అనుమతులు మంజూరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు కె.వి.ఎస్. చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ చక్రధర్ బాబు అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ జిల్లాలో పరిశ్రమల స్థితిగతులు- అనుమతులు- ప్రోత్సా హ కాలపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అలాగే జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంతో పాటు అనుమతులు సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిఎంఇజిపి.కింద లక్ష్యం మేరకు మంజూరైన యూనిట్ల ను నిర్దేశించిన గడువులోగా గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక క్లస్టర్ ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. దీనివలన వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడంతో పాటుజిల్లా ఆర్థిక ప్రగతి కూడా మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమల శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్ఎం చంద్రశేఖర్, డిపిఓ చిరంజీవి,జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్, విద్యుత్, ఇరిగేషన్ ఎస్ఈలు వెంకటసుబ్బయ్య, కృష్ణమోహన్, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, సోషల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు రమాదేవి, పొల్యూ ష కంట్రోల్ బోర్డు ఈ ఈ రాజశేఖర్, ఎఫ్ఎస్ఎంఈ ప్రెసిడెంట్ ఎపికేరెడ్డి, పలు పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మర్రిపాడు: మండల పరిధిలోని శెట్టి సముద్రం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దొరసాల సూర్యప్రకాష్ రెడ్డీ తమ స్వంత నిధులు వెచ్చించి నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను సోమవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ప్రారంభించారు. వేసవికాలం లోమంచినీటి కోసం దూర ప్రాంతాలకు లేదా బోరు నీళ్ల తాగాల్సి వచ్చేది. వేసవిలో నీటి మట్టం అడుగంటడంతో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. చేతి పంపుద్వారా వచ్చే నీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా ఉండడంతో అనేక సమస్యల తోబాధపడేవారు.ప్రజల కష్టాలను గుర్తించి తమ స్వంత నిధులతో తమ భూమిలో ఆర్వో ప్లాంట్ చేపట్టామన్నారు. దీనితో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొర్ర వెంకటసుబ్బారెడ్డి ఎంపీటీసీ అబ్దుల్లా వైసీపీ నాయకులు సోమల మాధవ రెడ్డి, కొనంగి శ్రీనివాసులు నాయుడు,ప్రతాప్ రెడ్డి, గంగినేని రవీంద్రబాబు, ఒంగో లు బాలకృష్ణారెడ్డి, అన్నవరపు నారాయణ రెడ్డి, ఎంపీటీసీ లు సర్పంచ్ లు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రతో వైసిపికి భయం: టిడిపి

విశాలాంధ్ర -కోవూరు: మాజీ మంత్రి, జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర షెడ్యూల్ ఖరారు కాగానే వైసిపి కి భయం పుట్టుకొచ్చిందని నెల్లూరు టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. కోవూరు లో టీడీపీ కార్యాలయంవద్ద సోమవారం జరిగిన లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, లోకేష్ బాబు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గా ఉన్నపుడు గ్రామాలు రూపు రేఖలు మార్చి అభి వృద్ధి దిశగా పని చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు జగన్ సర్కార్ లాగా చేసి ఉంటే ప్రతి పక్షాలు గాని అనుబంధ సంఘాలు గాని ఎవరూ పాదయాత్ర లు నిర్వహించే వారే కాదన్నారు. జగన్ తండ్రి, సోదరి కూడా, పాదయాత్ర లు చేసి వుండే వారు కదాని, జగన్ చేసిన పొరపాట్లు ప్రజల్లో కి వెళ్లి ప్రచారం చేస్తారనే భయం ఉందన్నారు. టీడీపీ అధికారం లోకి రావడం కోసం లోకేష్, పాదయాత్రలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పంతంగి రామారావు. వల్లెపు సురేష్ వహీద్, ఖలీల్, పొట్లూరి వెంకటేశ్వర్లు, ఇంటూరి విజయ్, మారుపోయిన వెంకటేశ్వర్లు గోపాల్ రవి రమణయ్య, చంద్ర వెంకటేష్ శ్రీను మీరయ్య పాల్గొన్నారు.

ఎవరు పాదయాత్రలు పెట్టినా మళ్లీ ముఖ్య మంత్రి జగనే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కోవూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, ఆర్థిక లోటు ఉన్నపటికీ ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు ఇచ్చి చిరస్థాయిగా గుండెల్లో నిలిచి పోయారు తిరిగి రెండో సారి జగన్ మోహన్ రెడ్డే సీఎం, ఇది ఓర్వలేక ప్రతి పక్షాలు గుండెల్లో రైళ్ళు పరిగేడుతున్నాయని లోకేష్, పవన్ కళ్యాణ్ లు పాదయాత్ర లు పెట్టిన జగన్ ను ఏమి చెయ్యలేరని రాష్ట్ర మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఏద్దేవా చేశారు. సోమవారం గడప, గడప కు కార్యక్రమం లో 98వ రోజు చేపట్టిన ప్రభుత్వం కార్యక్రమం లో పడుగుపాడు సచివాలయం, 2పరిధిలోని చేపట్టిన 89లక్షల రూపాయలు తో అభి వృద్ధి పనులు అయిన దక్షిణ, నల్ల కాలవల, రక్ష న గోడలు, చంద్ర మౌళి నగర్ వద్ద వంతెన తదితరపనులు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో అయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో డిఎల్‌డిఎ డైరెక్టర్ కాటం రెడ్డి దినేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవమండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి. ఎఎంసి ఛైర్మెన్ పచ్చి పాల రాదయ్య, సొసైటి ప్రెసిడెంట్ మల్లి కార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

విశాలాంధ్ర - కావలి : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని స్థానిక సిపిఐ, ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కావలి ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని, దీనిని ప్రైవేటీక రించడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతు న్నారన్నారు. ఎంతో మంది బలిదానాలతో సాధించుకున్న ఈ పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించరాదన్నారు. జనవరి 27వ తేదీన విశాఖలో జరిగే కార్మిక మహా గర్జనకు మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని దామోదర సంజీవయ్య థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు ను కూడా ప్రభుత్వ రంగంలోనే కొసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుంజి కిషోర్, ఆదినారాయణ, మల్లి అంకయ్య, వై.రవి పాల్గొన్నారు.

ఆట వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్లం ఉదయ్ శంకర్ డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఏ మహేంద్ర రెడ్డి స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తరువాత పిల్లలకు ఆట వస్తువులు అందజేశారు. డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సేవాభావాన్ని దేశభక్తిని కలిగి ఉండాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిల్లలు ఆరోగ్యం మీద, క్రీడల మీద శ్రద్ధ చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్ రాజు, ఉపా ధ్యా యులు హరీష్, సంధ్యారాణి,మాధవి, విద్యార్థులు పా ల్గొన్నారు.

రాజేష్ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 40వ జన్మదినోత్సవం వేడుకలు నెల్లూరు పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు రాజేష్ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కేక్ ని కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొడపాటి శ్రీను, మాదాల రవీంద్ర, బత్తిన వెంకటేశ్వర్లు, చుండూరి శ్రీకాంత్, మన్నం ప్రభాకర్, కావూరి సురేష్, కామని నాగేశ్వరరావు, గంగవరపు బ్రహ్మయ్య, కె. శివాజీ, పి. లక్ష్మీనరసింహం, రవి, తూపిలి రవి, కంచర్ల వెంకటేశ్వర్లు, కాకుమాను రవి, కుంచాల వెంకటేశ్వర్లు, పిన్నంరాజు ప్రభాకర్, బత్తిన ప్రసాద్, గనిపినేని నరసింహ, పిన్నంరాజు ప్రభాకర రావు, కె.వసంత, గంగవరపు పద్మ, సునీత, రావిపద్మ, పాల్గొన్నారు.

ఇంటింటికి మన ప్రభుత్వంలో మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం మండలంలోని పాటూరు వారి కండ్రిగ, ముత్తుకూరులోని రాజమ్మ కాలనీ, పాత దళితవాడ, బ్రాహ్మణ వీధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గతంలో టిడిపి ప్రభుత్వం ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి బందుల వెంకట రమణయ్య, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, నవీన్ భాష, నాయకులు మాచి రెడ్డి శేఖర్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, మారు సుధాకర్ రెడ్డి, ఆలపాక సీనయ్య, ఈదురు శ్రీనివాసుల రెడ్డి, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని యువ న్యాయవాది, హైకోర్టు లైఫ్ మెంబర్ ఇర్ల వెంకట్ రమణయ్య కొనియాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ భాస్కర్, పాఠశాల హెచ్ఎం వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇర్ల వెంకటరమణయ్య మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరోచిత పోరాటం చేశారన్నారు. తొలుత నేతాజీ చిత్రపటానికి న్యాయవాది వెంకటరమణయ్య, ఎంఈఓ భాస్కర్ హెచ్ఎం వెంకట సుబ్బయ్య పూలదండలు వేసి నివాళులర్పించారు.

సీపీఐ , ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో టిడ్కో గృహాల లబ్ధిదారుల సంతకాల సేకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 54వడివిజన్లోని జగనన్న కాలనీ టీడ్కో గృహాల లబ్ధిదారుల సంత కాలను సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సేకరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం పేదవాళ్లకి ఉచిత గృహాలు కింద నగర వాసులకు ఆరు అంకణాలు, పల్లెల్లో ఉండే వారికి తొమ్మిది అంకణాలు లెక్కన ఇచ్చిందని, అయితే ఇల్లు కట్టుకోవడానికి ఒక లక్ష 80 వేల రూపాయలు డబ్బులను కేటాయిం చారని, కానీ ఆరు అంక ణాలకు లక్ష 80 వేల సరిపోదని ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలని కోరారు. ఐదు సంవత్సరాల ముందే 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు వెంటనే అందజేయాలని సీపీఐ ఇచ్చిన పిలుపు మేరకు 54వ డివిజన్లోని లబ్ధిదారులతో కలిసి సంత కాల సేకరణ చేపట్టామని లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్దార్, సబ్ బాష, అల్తాఫ్, గౌస్ బాషా, షాజహాన్, మధు పాల్గొన్నారు.

నేటి తరం యువతకు నేతాజీ మార్గదర్శకుడు

విశాలాంధ్ర - కావలి : నేటి తరం యువతకు నేతాజీ సుబాష్ చంద్రబోస్ మార్గదర్శ కుడని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జాతీయ వాద నాయకుడు మన సుబాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఆయన 126వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన గొప్ప దేశ నాయకులను స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి రావు మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సంస్థను స్థాపించి బ్రిటీష్ వారిని గడగడ లాడించిన గొప్ప దేశ భక్తి గల నాయకుడు మనకు ఆదర్శప్రాయుడు అయిన నేతాజీని స్మరించుకోవడం మన భాద్యత అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమములో కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఎబివిపి) కావలి శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీమేధ జూనియర్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు త్రినాథ్, అశోక్, హరీష్, శ్రీ మేధా కళాశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

నలంద లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని గాయిత్రి నగర్ నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూలు నం దు సోమవారం స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో కావలి స్థాయిలో అన్ని బ్రాంచీల విద్యార్థులు, క్రీడల్లో హెరారా హెరారిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా డిప్యూటీ ఎడ్యు కేషనల్ ఆఫీసర్ ఎం.హరిబాబు, ఎంఈవో శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండాలంటే క్రీడలు దోహదం చేస్తాయన్నారు. క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యార్థులతో కలసి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. రాబోయే కాలానికి కాబోయే క్రీడాకారులుగా కావాలన్నారు. నలంద విద్యా సంస్థల ఛైర్మన్ మజహర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని అధిగమించాలంటే తప్పనిసరిగా ఆటలు ఆడాలని, దీని ద్వారా ఆరోగ్యం చక్కగా ఉంటుందన్నారు. విద్యార్థులకు కేవలం చదువే కాకుండా ఆటలు కూడా చాలా ముఖ్యమన్నారు. నలంద విద్యసంస్థల డైరెక్టర్ ఫహీమ్ మాట్లాడుతూ అన్ని బ్రాంచీల ఉపాధ్యాయుల సహకారంతో ఈ రోజు ఇంత ఘనంగా ఈ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించ గలిగామన్నారు. ప్రతి మనిషికి శరీర సౌష్టవానికి, దృఢత్వానికి క్రీడలు చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ జిలాని భాషా, ప్రిన్సిపాల్ కె. నాగజోత్స్న, వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యా య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయం సిబ్బందితో ఈఓపిఆర్డీ సమావేశం

విశాలాంధ్ర - నెల్లూరు: కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయతి లోని సచివాలయంలో వాలెంటీర్స్‌తో, సచివా లయం సిబ్బందితో మండల ఈఓపిఆర్డీ వెలుగోటి మధు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సిబ్బంది హాజరు నమోదు, ఎపి సేవా సర్వీసెస్, పెన్షన్ పంపిణీ, నవరత్నాలు అమలు, హౌసింగ్,104,108, హెల్త్ సెంటర్, వాక్సినేషన్, అంగన్‌వాడీ కేంద్రాలు పని తీరు, దిశా యాప్, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, డెత్, బర్త్ సర్టిఫికెట్ నమోదు, జగనన్న గోరు ముద్ద, ఆర్బికె ద్వారా ఈ క్రాప్, రైతు భోరోసా పై అవగాహనా కల్పించారు, పారిశుధ్యం, ఇంటి పన్ను వసూళ్ల వేగవంతం చేయాలని ఈ సమావేశంలో సూచించారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలో బొల్లినేని క్యాంపు కార్యాలయం లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కలిగిరి మండల టీడీపీ కన్వీనర్ బిజ్జం క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇంచార్జ్ లు చీమల తాతయ్య, కల్లూరి చంద్రమౌ ళి, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి బొగ్గవరపు వేణు,ఏడుకొండలు, శ్రీనివాసులు, కాకు మహేష్, మదన్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. ముందుగా పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉన్న సాయిబాబా మందిరానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించి వేదమంత్రాలను జపిస్తూ 105 కొబ్బరి కాయలను దునిలో వేశారు. నారా లోకేష్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవిం చాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. అదేవిధంగా ఈనెల 27 నుండి ప్రారంభం కానున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం అయ్యేలా ఆశీర్వదించమని సాయి బాబాను వేడుకున్నారు. మందిరానికి పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశా లకు వెళ్లి అక్కడి విద్యార్థినీ విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. చిన్నారులంతా హ్యాపీ బర్తడే టూ నారా లోకేష్ అన్న అని అనడంతో పాఠశాల ప్రాంగణమంతా కేరింతలతో మారు మోగింది. పార్టీ కార్యాలయంలో భారీ కేకును కత్తిరించి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. మాలేపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలు పార్టీ కార్యాలయం వద్ద పండగ వాతావరణాన్ని సృష్టిం చాయి. అనంతరం కావలి ఏరియా ఆసుపత్రికి పార్టీ శ్రేణులు చేరుకొని రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిపినటువంటి కార్యక్రమాలన్నీ దిగ్విజయం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొండాపురం: మండలం కొండాపురం సత్యవోలు లో సోమవారం టిడిపి ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ, టిడిపి మండ ల నాయకులు, గ్రామ నాయకులతో యువనేత యంగ్ డైనమిక్ లీడర్ మాజీ మంత్రి, టిడిపి జా తీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేసి యువ నాయకుడు నారాలోకేష్ జిందాబాద్ అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువ సీని యర్ నాయకులు కార్యకర్తలు ఇతర నాయకులు, లోకేష్ అభిమానులు అధిక పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం కేక్ ను కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 120 మంది రోగులను పరామర్శించి పండ్లు అందించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో ఇద్దరు పేదలకు ఉచితంగా తోపుడుబండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల అధ్యక్షులు వేముల గోపాల్ రావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఇతర నాయకులు, లోకేష్ అభిమా నులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : వైసిపి ప్రభుత్వం గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయని కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. సోమవారం పట్టణంలోని 35వ వార్డు వైకుంటపురంలో సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచే క్రమంలో అక్కడ నివాసం ఉంటున్న వారితో మాట్లాడి వారి అవస్థలను విన్నారు. జగన్ ప్రభుత్వానికి పరాకాష్టగా ఈ వార్డులో దోమలు, పందుల బెడద తీవ్ర స్థాయిలో ఉందని, వైసిపి అధికారంలోకి వచ్చాక పెరిగిన నిత్యవసర ధరలు, గ్యాస్, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు అన్నింటిపై చర్చించి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలు ఎలా ఉన్నారో ఇప్పుడు ఎన్ని చిత్రహింసలు భరిస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే టిడిపి అధికారంలోకి రాబోతుందని ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని వారు తెలిపారు. రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి, ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి కుందుర్తి కిరణ్ కుమార్, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి జంపాని వంశీ, 35వ వార్డు అధ్యక్షులు తుళ్లూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మనోహర్, 31వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, గొట్టిపాటి రాము, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారామపురం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకుల నెలవు

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు జిల్లాలో సుదూర దూరంలో ఉండి ఒకప్పుడు పనిష్మెంట్ ఏరియాగా పిలవబడే సీతారామపురం మండలం నేడు నెల్లూరు జిల్లాలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులకు నెలవుగా మారిందని ఎస్టీయూ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఫ్యాప్టో నెల్లూరు డిప్యూటీ సెక్రటరీ జనరల్ అప్పన ఏడుకొండలు ఘంటాపదంగా ప్రకటించారు. నేడు నెల్లూరు జిల్లా మండల విద్యాశాఖ అధికారుల జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కాబడ్డ సీతారామపురం మండల విద్యాశాఖ అధికారి ఎస్. కె మస్తాన్ వలి ని ఎస్టీయూ నెల్లూరు జిల్లా శాఖ పక్షాన మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అప్పన ఏడుకొండలు మాట్లాడుతూ ఒకప్పుడు పనిష్మెంట్ ఏరియా గా భావించిన సీతారామపురం నేడు అన్ని రంగాలలో ముందుకు సాగడమే కాక ఉద్యోగ ఉపాధ్యాయ జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు ఎందరో ముందుకు వస్తున్నారని... ముఖ్యంగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనూ, మండల విద్యాశాఖ అధికారుల జిల్లా అధ్యక్షునిగా సీతారాంపురం మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె మస్తాన్ వలి మాత్రమే కాక మిత్ర సంఘాలలో జిల్లా రాష్ట్ర నాయకులు, సిపిఎస్ ఉద్యోగ సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తదితర పోస్టులలో సీతారామపురం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ నెల్లూరు జిల్లాలో ఒక ప్రత్యేక

స్థానాన్ని సీతారామపురం మండలం దక్కించుకుందని ఆయన తెలియజేశారు. ఉపాధ్యాయ,విద్యా సంబంధిత అంశాలలో నెల్లూరు జిల్లా అన్ని అంశాలలోముందుకు సాగేలా, రాష్ట్రంలో నెల్లూరు జిల్లా ప్రత్యేకతను చాటుకునేలా జిల్లా ఎంఈఓ ల అధ్యక్షులు ఎస్కే మస్తాన్ వలి గారిని చేదోడు వాదోడుగా ఉండి సహకరించాలని కోరగా వారు ఖచ్చితంగా జిల్లా మండల స్థాయిలలో ఉపాధ్యాయ సంఘాలతో భాగస్వామ్యం చేసుకుంటూ విద్యాప్రగతిని సాధించేలా సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో సీతారామపురం మండల బాధ్యులు నాగయ్య, సుభాని, ఖాసింపీరాజిల్లా నాయకులు రాజేష్, విజయ్, వివి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన సమయానికి సమస్యల పరిష్కారం: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, నిర్దేశించిన సమ యంలోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందిం చాలని కమిష నర్ హరిత అధికారులకు సూచించారు. కార్యా లయంలో సోమవారం జరిగిన స్పందన వేదిక లో ఫిర్యాదు దారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి గడువులోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతీ విభాగం ఉన్నతా ధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువులోపు సమస్యలు పరిష్కారం కావాలని స్పష్టం చేసారు. డయల్ యువర్ కమిష నర్ ద్వారా 7 సమస్యలు, స్పందన వేదికలో 31 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువులోపు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్పందన వేదికలో మేనేజర్ ఇనాయతుల్లా, ఆరోగ్య శాఖాధి.కారి డాక్టర్ వెంకట రమణ, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, సెక్రటరీ హేమా వతి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సిసి కేడెట్ల రహదారి భద్రతా ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 10(ఆంధ్ర) నేవల్ యూనిట్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కమాండర్ కమాం డింగ్ ఆఫీసర్ వినయ్ రామ చంద్రన్ ఆదేశాల మేరకు అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా కే.ఎన్.ఆర్.నగర పాలక ఉన్నత పాఠశాల బి.వి.నగర్, నుంచి వనంతోపు సెంటర్ వరకు అక్కడి నుంచి తిరిగి పాఠశాల వరకు ఎన్.సి.సి కేడెట్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ డి. ఆర్.ఐ. వి.రమణా రెడ్డి,ఎస్.ఐ. వై.రంగనాథ్ గౌడ్,ఆర్.టీ.ఓ కే.మురళీకృష్ణ ,మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం. బాల మురళీ,అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.పూర్ణ చంద్ర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. విజయ్ ప్రకాష్ రావు, ఎన్.సి.సి. కేడెట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు , ట్రాఫిక్ ఆర్.ఐ. రమణా రెడ్డి,ఎస్.ఐ.రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ వాహనం నడుపుతూ ప్రమాద వశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, కాబట్టి వాహనాలను నడిపేవారు కడు జాగ్రత్తగా రహదారి నియమాలను పాటిస్తే అందరూ సురక్షితంగా వారి గమ్య స్థానాలను చేరుకుంటారని, మద్యంసేవించి వాహనాలు నడుపరాదన్నారు. కారు నడిపేటప్పుడు కచ్చితంగా సీటు బెల్ట్ ధరించాలని, ద్విచక్రవాహన దారులందరూ విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడవచ్చునని తెలిపారు. అనంతరం పాఠశాల వద్ద పచ్చ జెండా ఊపి ట్రాఫిక్ ఆర్.ఐ.వి. వెంకట రమణా రెడ్డి ర్యాలీ ప్రారంభించారు.

కుటుంబ పాలన సాగుతోందన్న శ్రీధర్ రెడ్డి
తమ్ముడిని ఎమ్మెల్యేగా ఎలా పరిచయం చేశారు?: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కుటుంబ పాలన సాగుతోందని చెప్పిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తన తమ్ముడిని ఎమ్మెల్యేగా ఎలా పరిచయం చేశారని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ షేక్ అబ్దుల్ అజీజ్ ప్రశ్నిం చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి తనకు అన్యాయం జరిగిందని మొసలి కన్నీరు కారుస్తున్నారు..మానవత్వం లేని వ్యక్తుల్లో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నెంబర్ వన్. మహానటి సినిమాలా శ్రీధర్ రెడ్డిని పెట్టి మహానటుడు అనే సినిమా తీయాలి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే చేసే సహాయం ఏముంటుంది? తట్టలో ఇసుక సిమెంట్ మోస్తారా..లేఔట్ లో పిచ్చి మొక్కలు పీకుతారా..? జగన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కి ఎటువంటి కళ్లాలు వేయకుండా ఆంబోతు ను వదిలినట్లు ప్రజలు పైకి వదిలేశారు. శ్రీధర్ రెడ్డి ఏ పెద్ద రెడ్లను విమర్శిస్తున్నాడో వారి కంటే పెద్ద ఇంద్రభవనాలు కడుతున్నాడు.శ్రీధర్ రెడ్డి కాలుష్యం పేరుతో రైస్ మిల్లర్లపై ఉద్యమం చేసి ఇంటికి మూట రాగానే ఉద్యమం ఆపేశారన్నారు. కంటి తుడుపు చర్యగా నలుగురు కార్యకర్తలకు సహాయం చేసి, వందల కోట్లు దోచేశారన్నారు. ప్రజల ఆశీస్సులతో టిడిపి గెలవ బోతోందని, ప్రజలకు రావాల్సిన హక్కులను ప్రతి గడపకు చేర్చే బాధ్యత తీసుకుంటానని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు జెన్నీ రమణయ్య, రాజా నాయుడు,పెంచలనాయుడు, హయాద్ భాషా సురేంద్రబాబు, సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, కనపర్తి గంగాధర్, అల్లాబక్షు, అస్లాం, సుబ్రహ్మణ్యం, సురేంద్ర, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీ శాఖ అధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ వారితో కలిసి విశ్వవిద్యాలయ ఉపకులపతి సుందరవల్లి , ప్రిన్సిపల్ విజయానంద్ బాబు, ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు సాయికృష్ణా రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉదయ్ శంకర్ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉప కులపతి సుందరవల్లి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా పిలుస్తారని తెలిపారు. ఆయన అచంచలమైన స్ఫూర్తిని జాతికి చేసిన నిస్వార్థ సేవను గౌరవించటానికి, గుర్తుచేసుకోవడానికి జనవరి 23ని పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటారని తెలిపారు. ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు సాయికృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలతో పాటు యువతలో దేశ భక్తి పెంచేందుకు అనేక రకాల కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రమణ, దినేష్, పలువురు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముత్తుకూరు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం స్థానిక ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెంచురామయ్య నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. ఆజాది హింద్ హౌస్ ను స్థాపించి బ్రిటీష్ వారు కి వ్యతిరేకంగా పనిచేసేందుకు యువతను తయారుచేసి, వారికి శిక్షణ కూడా ఇచ్చారన్నారు. ఆయన చేసే పోరాటాలు వల్ల బ్రిటీష్ వారి గుండెల్లో గుబుల్ పుట్టించారని తెలిపారు. నేటి యువతకు నేతాజీ ఆదర్శవంతుడు అని ఆయన కొనియాడారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం
అడ్డుకున్న స్థానికులు

విశాలాంధ్ర-మర్రిపాడు:మర్రిపాడు తహ శీల్దా రు కార్యాలయం ఎదుట మర్రిపాడు గ్రామానికి చెంది న మహబూబ్ బాషా అనే వ్యక్తి తమ పొలం విషయంలో రెవెన్యూ అధికారులు

న్యాయం చేయలేదని పెట్రోల్ ఒంటిపై పోసుకొని ఆత్మ హత్యా యత్నం కు పాల్ప డ్డాడు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు అప్ర మత్తమై అడ్డు కున్నా రు. తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఓ రాజకీయ పార్టీ కి చెందిన నాయకులు ఆక్రమించు కున్నారని దీనిపై న్యాయం కావాలని తహశీల్దారు కార్యాల యం చుట్టూ తిరుగుతున్నా పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా తనపై అక్రమ అట్రాసిటీ కేసులు బనాయించారంటూ వాపో యాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ విశ్వనాథ రెడ్డి అక్కడికి చేరు కుని సంబంధిత వ్యక్తి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు: మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు తెలుగు యువత ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిం చారు. సర్వేపల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజా గౌడ్ మనుబోలు మండల తెలుగు యువత అధ్యక్షులు పొన్నూరు అశోక్ ఆధ్వర్యంలో నారా లోకేష్ వేడుకలు వైయస్సార్ బొమ్మ వద్ద నిర్వహించారు. భారీ కేకును ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసుకుని నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు సీనియర్ నాయకుడు పొన్నూరు రామకృష్ణయ్య, టిడిపి అధ్యక్షులు గాలి రామ కృష్ణారెడ్డి మాట్లాడడం ఆనందంగా ఉందన్నారు. సైకో పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలని పిలుపు నిచ్చారు. కనుపూరు కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు, టిడిపి నాయకుడు చిట్టిబాబు మాట్లాడారు. మండలం నుండి ప్రతి గ్రామం నుండి ఆ పార్టీ నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. వీరిలో పచ్చిపాల రామిరెడ్డి పచ్చిపాల లక్ష్మణ రెడ్డి, సాని చేరెడ్డి కోదండ రామిరెడ్డి, వెంకట రమణయ్య, రావుల అంకయ్య, రాయపాటి కిరణ్ కుమార్, కనుపూరు కాలువ కమిటీ చైర్మన్ వద్దనేని మస్తాన్ నా యుడు, వేదుచర్ల వెంకటరమణారెడ్డి, నూనె లక్ష్మయ్య, కరియావుల మధు నాయుడు, మహేంద్ర యాదవ్, ఉడతా విజయ్ యాదవ్, తుమ్మలచెర్ల ఆంజనేయులు ,భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం రాపూరు టౌన్ లో సోమవారం టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రాపూరు టిడిపి మండల అధ్యక్షులు దందో లు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యం లో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్ల పోడి రాఘవ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాపూరు మండల మహిళా అధ్యక్షురాలు చిలుకూరు రమణమ్మ, టిడిపి మండ ల నాయకులు, గ్రామ నాయకులతో యువనేత యంగ్ డైనమిక్ లీడర్, మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి యువ నాయకుడు నారా లోకేష్ జిందాబాద్ అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, రాపూరు మండల మాజీ ఎంపీపీ పాంద్ర చంద్రశేఖర్, ని యోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, రాపూరు మండల తెలుగు యువత అధ్యక్షులు లక్కాకుల భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి తూమాటి పెంచలయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకచర్ల వేమయ్య, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చింతకుంట రాజా, మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ సా యి,మండల ఎస్సీ సెల్ కార్యదర్శి దందు సీనయ్య, సీనియర్ నాయకులు పరంధామ రెడ్డి , ఐ టి డి చాంపియన్స్ బక్క శంకర్, రంగారావు, సింహాద్రి, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రచారంలో టీడీపీ జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి

విశాలాంధ్ర- కొండాపురం: ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని, మండలంలోని సాయిపేట గ్రామంలో టీడీపీ తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆపార్టీ జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి మప్పిన అంకయ్యచౌదరి కోరారు. సాయిపేట గ్రామంలో టిడిపి నాయకులతో కలసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పట్టభద్రు లు, ఎన్నికలలో పట్టభద్రులు ఓటర్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంతుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా లీగల్ సెల్ సభ్యులు దామా ప్రభాకర్ గొట్టిపాటి మునేరము, టీడీపీ నాయకులు చెరుకూరు వెంకటాద్రి, వల్లూరు వెంకటేశ్వర్లు గంటా వెంకటేశ్వర్లు,చాగంటిక్రిష్ణ పాల్గొన్నారు.

ముత్తుట్ ఫైనాన్స్ బ్యాంకు శాఖ ప్రారంభం

విశాలాంధ్ర -కోవూరు: కోవూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్తుట్ ఫైనాన్స్ బ్యాంకు ను సోమవారం వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు లో ఇలాంటి బ్రాంచ్ రావడం పట్ల యాజమాన్యం కు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు సిబ్బంది ఫైనాన్స్ సభ్యులు పాల్గొన్నారు.

పెట్రోలు బంకు పై దాడి
నగదు అపహరణ

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలం జువ్వల దిన్నెలోని మురళీకృష్ణ పెట్రోలు బంకులో గత శనివారం రాత్రి 11 గంటల 30 నిమిషాల ప్రాంతంలో పెట్రోలు బంకులో పనిచేస్తున్న వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసి 17వేల రూపాయల నగదు అపహరిం చినట్లు బిట్రగుంట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఎస్సై చిన్న బలరామయ్య కథనం మేరకు.. జువ్వల దిన్నెకు చెందిన మారు బోయిన కిషోర్ పెట్రోలు బంకులో నైట్ డ్యూటీలో ఉండగా జలదంకి మండలం వేము లపాడు కు చెందిన బెల్లంకొండ వెంకటస్వామి గుడ్లూ రు మండలం చేవూరు కు చెందిన ప్రసాద్, మధు డబ్బు కోసం తనపై దాడి చేశారని తాను డబ్బులు ఇవ్వకపోవడంతో బహిర్గతం అవుతుందని బైకు పై ఎక్కించుకుని ముంగమూరు వైపు అర కిలోమీటర్ దూరం తీసుకుని వెళ్లి రోడ్డుపై పడవేసి తీవ్రంగా గాయపరిచి తన వద్ద ఉన్న 17వేల రూపా యలను అపహ రించినట్లు అనంతరం తన తమ్ముని సహాయంతో కావలి ప్రభుత్వ వైద్య శాలలో చేరినట్లు ఫిర్యాదు చేశాడన్నారు. కిషోర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని నేరస్తులను వెంటనే పట్టుకుంటామని తెలిపారు.

27న బస్సు యాత్రను జయప్రదం చేయండి
- విద్యార్థి, యువజన సంఘాల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఐదుకోట్ల ఆంధ్రులను మోసం చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక హోదా విభజన హామీల అమలు కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని విద్యార్థి, యువజన సంఘాలు పిలుపు నిచ్చాయి.సోమవారం స్థానిక బాలాజీ నగర్ సిపిఎం కార్యాలయంలో విద్యార్థి, యువజన సంఘాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి సునీల్ , పిడిఎస్ఓ జిల్లాకార్యదర్శి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిన బిజెపికి వ్యతిరేకంగా రాష్ట్ర హక్కుల కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ లేదు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు లేదు, విశాఖ రైల్వే జోన్ ఊసేలేదు, అమరావతి రాజధానికి నిధులు లేదు, 11రకాల విద్యాసంస్థలకు నిధులు ఇవ్వకుండా, రామయపట్టణం పోర్టు లేదు, మంగళగిరి ఎయిమ్స్ పూర్తి చేయ్యలేదు, ఇప్పటి వరకు సగం రెవెన్యూ లోటు తీర్చలేదన్నారు. రాష్ట్రానికి అన్ని విధాలా అన్యాయం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగినబుద్ధి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోడీ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తూ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఐదు కోట్ల ఆంధ్రులు కావాలో మోడీ కావాలో జగన్మోహన్ రెడ్డి తెల్చుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలీసులుతీరు తీవ్ర అభ్యంతరకరం ఉందన్నారు.కనీస ప్రజాస్వామ్య హక్కులను భంగం కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు.బస్సుయాత్రను అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తూ భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నారన్నారు. కోర్టులు జోక్యం చేసుకుంటే గానీ బస్సు యాత్రకు అనుమతి ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమరయాత్రకు అన్ని రాజకీయ పార్టీలు కలసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ బస్సు యాత్ర ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం నెల్లూరుకు చేరుకుంటుందని ఈ సందర్భంగా జరిగే సభలో విద్యార్థులు యువకులు మహిళలు పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం ,శ్రీహర్ష, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి వి నరేంద్ర, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు షారుక్, శ్రీనివాసులు సర్దార్ పాల్గొన్నారు.

డిఎస్‌పి కోటారెడ్డిని కలిసిన జెసిఎస్ ఇన్‌చార్జి డిఎన్ ఆర్థ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు సర్కిల్ కార్యా లయంలో రాపూరు డివి జన్ ఆత్మకూరు డిఎస్పీ కోటారెడ్డిని రాపూరు మండల జెసిఎస్ మండల ఇన్‌చార్జి దందోలు లక్ష్మీనారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పూల మాలతో పుష్పగు చ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల వైసిపి నాయకులు ఏపూరు కేతు సుబ్బారెడ్డి, మునగాల వెంకటాపురం విజయ్, కేత అనిల్ కుమార్ రెడ్డి, పింగాణి విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

'చెత్తనుండి సంపద కేంద్రం'కు మరమ్మతులు

విశాలాంధ్ర - ఉలవపాడు : చాకిచర్ల పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద సేకరించు కేంద్రం ఆధునీకరణ పనులు చాకిచర్ల సర్పంచ్ వీరమల్లు విజయమ్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన పేరు బోర్డు, డంపింగ్ యాడ్ కు వెళ్లే దారిని ఆధునికరించి ఉపయోగం లోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఎమ్మెల్యే అండ

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు మండలం లోని పొరువేట వీధిలో తండ్రిని కోల్పోయిన నాప గీతాంజలికి రూ. 20 వేలు, నాప సురేంద్రకు రూ.20 వేలు, గమల్లపాలెం కు చెందిన బండ్ల మౌనిక కు రూ. 20 వేలు, 18 సంవత్సరాలు వచ్చే వరకు ముగ్గురు పిల్లల పేరుపై పాదుగుపడు సొసైటీ బ్యాంకులో మొత్తం రూ.60 వేల రూపాయలను నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి పత్రాలను పిల్లల కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అందించారు.

కృష్ణ చైతన్య కాలేజీలో మెగా జాబ్ డ్రైవ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరం లోని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అలస్టమ్ మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారు కలసి సోమవారం కాకుటూర్ లోని కృష్ణ చైతన్య కాలేజీ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ ఆర్ వి కృష్ణ రెడ్డి పి.చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఎంపికలలో సుమారు 20 కంపెనీలు జాబ్ మేళా లో పాల్గొన్నాయని తెలిపారు. అందుకు 1031 విద్యార్థులు పాల్గొనగా 320 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. కొన్ని ఐటి రిలేటెడ్ కంపెనీలు మొదటి రెండు రౌండ్స్ పూర్తి చేసి మిగిలిన చివరి రౌండ్ రెండు రోజులలో విడుదల చేస్తామని చెప్పారు . ఎంపికైన ప్రతి విద్యార్థి వారికీ కేటాయించిన కంపెనీలో త్వరగా వెళ్లి జాయిన్ కావాలని కోరారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఇంత మంది ఉద్యోగాలు పొందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ మల్లికార్జునయ్య, టి జ్యోతి , ప్లేస్మెంట్ ఆఫీసర్ డి భానుచంద్ర రెడ్డి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జామియా మసీదు భూమి ఆక్రమణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జామియా మసీదుకు చెందిన భూ మి ఆక్రమణకు గురైం దని ముస్లిం ఫెడరేషన్ నాయకులు కలెక్టర్‌కు సోమవారం వారు ఈ భూ ఆక్రమణ సమస్యను పరిష్క రించాలని కోరుతూ వినపతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ జియా ఉల్ హక్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఉన్న అతి పురాతన మైనా మసీదు జామియా మసీదుకు సంబంధించిన వక్ఫ్ బోర్డు భూమి సర్వే నంబరు 361/1 లో 3 ఎకరాల 53 సెంట్లు భూమి నెల్లూరు నగరం మూలాపేట లో ఆక్రమణకు గురైందని, ఈ భూమిని సర్వే చేయించి కార్పొరేషన్ ద్వారా మంజూరైన అనుమతులు రద్దు చేసి, కరెంట్ మీటరులను తొలగించి, ఆక్రమణలను తొలగించి మసీదు భూమిని మసీదుకు అప్పగించాలని కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని చెప్పారు. నెల్లూరు నగరం కోటమిట్టలో రాష్ట్ర ప్రభుత్వం 8 కోట్ల రూపాయలతో మైనార్టీల కోసం పేదల పెళ్లిళ్ల కోసం షాది మంజిల్ నిర్మాణం పూర్తి చేసి గత సంవత్సరంలో రంజాన్ మాసం లో శాసన సభ్యులు ప్రారంభించారన్నారు. ప్రారంభోత్సవం చేసి సంవత్సరం అవుతున్నా ప్రభుత్వం పెళ్లిళ్లకు షాది మంజిల్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం చాలా దారుణం అన్నారు. పేద మైనార్టీల కోసం నిర్మించిన షాది మంజిల్‌ను అందుబాటులోకి అతిత్వరగా తేవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మసీదు మరమ్మ తులు కోసం నిధులూ కేటాయించిందని, కాని ఒక్క మసీదుకు కూడా నిధులు మంజూ రు కాలేదని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదులకు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ అజీజ్ , ఉమర్, హాజీ సందాని, షేక్ ఉస్మాన్, మొహమ్మద్ షాహుల్, షేక్ ముజాహిద్, హఫీజుల్లా, షేక్ మహబూబ్ బాషా, షేక్ సుబహాన్ బాషా, షేక్ రెహ్మాన్, షేక్ ఫరూఖ్, షేక్ బాబు పాల్గొన్నారు.

వంద మంది యువకులు జనసేనలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మున్వార్ ఆధ్వర్యంలో మా బాషా నాయకత్వంలో జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ పట్టణ అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్బాబు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ మాట్లాడుతూ అనేక మంది యువకులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులు అయి జనసేనలో చేరటం ఒక గొప్ప మార్పుకి నాంది అని అన్నారు . రాబోయే రోజులో జనసేన నెల్లూరు నగరం లో గడప గడపకి జనసేన కార్యక్రమం ప్రారంభించనుందని, వైసీపీ పాలనలో ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను ప్రతి గడపకి తెలిసేలా జనసేన ముందుకు వెళుతుందని వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయినా దగ్గర నుంచి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొం టున్నారని ప్రజలు పనులు దొరక్క బతుకు భారం అయి రాష్ట్రాన్ని వదిలి వలస వెళు తున్నారన్నారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ వివేకానంద జయంతి సందర్భంగా రణస్థలం లో జరిగిన యువశక్తి సభకు ఆకర్షి తులయి యువకులు పార్టీ లో చేరటం ఆనందం గా వుందన్నారు. త్వరలో నగరం లో జిల్లాలో ఎంతో మంది నాయకులూ ఇతర పార్టీలో నుంచి జనసేన లోకి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వార్ , జిల్లా నాయకులూ అల్తాఫ్ శ్రీధర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదిన వేడుకలు మండలంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం ఔన్నత్యాన్ని, చాటిచెప్పిన వ్యక్తి సుభాష్ చంద్ర బోస్ అని తెలిపారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు ఆయన జీవిత విశేషాలను ఈ సందర్భంగా విద్యార్థినులకు తెలిపారు.

షహీద్ దర్గా అడ్డగోలుగా నిర్మాణం
జెసికి టిడిపి నాయకుల ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్పందనలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కి బారా షహీద్ దర్గాలో అడ్డగోలుగా నిర్మాణాలు సాగాయని దీనికి వ్యతిరేకంగా జెసికి వివరించాలో బారా షహీద్ దర్గా రొట్టెల పండగ సమయంలో అధికార యంత్రాంగం పాలనా సాగించే స్థలంలో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి 12 రూములు లంగర్ ఖానా అని అడ్డగోలు నిర్మాణం చేపట్టారని ఇది పూర్తిగా విరుద్ధమని బారా షహీద్ దర్గా అనేకచోట్ల నిరుపయోగంగా ఉన్న స్థలాలు చాలా ఉన్నాయని వాటిని ఉపయోగంలో తీసుకు రావాలని కోరారు. రాబోయే రోజుల్లో భక్తుల తాకిడి ఎక్కువ అయ్యే సందర్భం ఉందన్నారు. అందుకు దర్గా దగ్గర ఉండే ప్రాంతంలో ఎలాంటి కట్టడం చేయవద్దని వీలైతే దర్గా ఆవరణలో అనేక స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయని అక్కడ ఏదైనా కట్టడాలు కట్టాలని కోరారు. వక్ఫ్ అధికారులకు తెలియకుండా ఇలాంటి ఈ కట్టడాలు జరుగుతున్నాయని వక్ఫ్ అధికారుల ఎలాంటి అనుమతి లేకుండా ఈ కట్టడాలు చేపడుతున్నారని జెసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఈ కట్టడాలు అక్కడ లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలనీ జెసిని కోరారు. ఇందుకు

జెసి సానుకూలంగా స్పందించి సమాధానం ఇచ్చారని ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి హయత్ బాబా పార్లమెంట్ కార్యదర్శి కనపర్తి గంగాధర్ అస్లాం సత్తార్మౌలానా అజీజ్, రసూల్బాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి
బహుమతి ప్రదానోత్సవంలో డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర- మనుబోలు: క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమేనని క్రీడాకారులుక్రీడా స్ఫూర్తి తో మెలగాలని బహుమ తి ప్రదానోత్సవంలో తిరుపతి జిల్లా గూడూరు డిఎస్పి సూర్యనారా యణ రెడ్డి అన్నారు. మనుబోలు లోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 12 నుంచి జరుగుతున్న ఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం రాత్రి ముగి శాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి మాట్లాడుతూ శ్రీ సేవానాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్ జరిగిన ఫైనల్లో కొమ్మలపూడి హెచ్సిసి జట్టు విజేతగా నిలిచి 30 వేలు రూపాయలు ప్రైజ్ మనీ దక్కించుకుంది. రన్నర్ గా నిలిచిన మనుబోలు వైసీసీఎం టీంకు 20 వేల రూపాయలు ప్రైజ్ మనీ దక్కించుకుంది. ఆదివారం జరిగిన 12 ఓవర్ల ఫైనల్స్ పోటీలో ముందుగా బ్యాటింగ్ చేసిన కొమ్మలపూడి జట్టు 74 పరుగులు చేసింది. అనంతరం మనుబోలు జట్టు 58 పరుగులు చేసి ఓటమి పాలైంది. హైస్కూల్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానం సేవానాథం ట్రస్ట్ అధ్యక్షులు ఎస్సార్ టోర్నమెంట్ నిర్వాకులు మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వి మూర్తి సెక్రెటరీ కొనిదన మునిగిరేష్. గూడూరు డి.ఎస్.పి నారాయణరెడ్డి. వైసీపీ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి. మనుబోలు వైఎస్ఆర్సిపి నాయకులు చెరెడ్డి పట్టాభిరామిరెడ్డి , మండల కన్వీనర్ బొమ్మి రెడ్డి హరి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, చెందులూరు శ్రీనివాసులు, వైసీపీ నాయకులు ముంగర రవీందర్ రెడ్డి. దామిశెట్టి రంగయ్య, బిజెపి మండల ప్రెసిడెంట్ ఓడూరు శ్రీనివాసుల రెడ్డి, జిల్లా కార్యదర్శి బోలా శ్రీనివాసులు, దండు చంద్రశేఖర్ రెడ్డి. సేవానాదం ట్రస్ట్ సభ్యులు నితిన్. భార్గవ్, లాజరస్, ప్రేమ్, కుమార్, శీను ,గిరి ఆధ్వర్యంలో జరిగిన బహుమతలు ప్రధానంగా నిర్వహించారు. కొమ్మలపూడి విన్నర్ జట్టు కెప్టెన్ డి ప్రశాంత్ కుమారకు 30వేల రూపాయలు రన్నర్షంట్ కెప్టెన్ నిర్వాహకులు అందజేశారు. టోర్నమెంట్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్మెంటన్ అవార్డులు ప్రదానం చేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహ కులు, క్రీడాకారులు పాల్గొన్నారు.